మాతృభాషా పరిరక్షణ అందరి బాధ్యత

- ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్
- ఘనంగా మాతృభాషా దినోత్సవం

పాలమూరులో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ ఆచార్య రాజేంద్రప్రసాద్

మక్తల్: మాతృభాషా దినోత్సవాన్ని నిర్వహిస్తున్న విద్యార్థులు

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, ఫిబ్రవరి 21: మాతృభాష పరిరక్షణ మనందరి బాధ్యత అని ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య రాజేంద్రప్రసాద్ అన్నారు. శుక్రవారం కళాశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కళాశాల విద్యార్థినులు తమ రచనలు, కవితలు, కావ్యాల ద్వారా మన తెలంగాణ యాస, భాషను ప్రపంచవ్యాప్తంగా విస్తృతపర్చాలని ఆకాంక్షించారు. వారికి అవసరమైన సంపూర్ణ సహకారం అందిస్తామన్నారు. అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలు, రాష్ట్రాలు తమ మాతృభాష ప్రాశస్త్యంపై పండగ వాతావరణంలో జరుపుకొనే రోజున ఎన్టీఆర్ డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థిని, యువ కవయిత్రి ఎన్.మౌనిక రచించిన 'మౌన మొగ్గలు' పుస్తకాన్ని ఆవిష్కరించడం గర్వకారణమన్నారు. ప్రముఖ న్యాయవాది, రచయిత బెక్కెం జనార్దన్, తెలంగాణ సాహితి రాష్ట్ర అధ్యక్షుడు వల్లభాపురం జనార్దన, భీంపల్లి శ్రీకాంత్, బోలయాదయ్య, నాగులవరం లక్ష్మీనరసింహారావు, యువ కవులు, రచయితలు మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో మన భాష, యాస, సాహిత్యం, ఆటపాట అత్యంత కీలకంగా మారాయన్నారు. మన మాతృభాష ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసిపడేలా చేసిందని కొనియాడారు. అనంతరం కవులు, రచయితలను సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల తెలుగుశాఖ అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

మక్తల్ మండలంలో..

మక్తల్, ఫిబ్రవరి 21: స్థానిక పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నారాయణగౌడ్ ఆధ్వర్యంలో విద్యార్థులు పాలకూరి సోమనాథుడు, వేమన, సుమతి, నన్నయ్య, నీతి పద్యాలు, జానపద గీతాలు, తెలుగు భాష మాధుర్యం, ఔనత్యాన్ని తెలియజేసే పాటలు, దేశభక్తి గీతాలు ఆలపించారు. కార్యక్రమంలో అధ్యాపకులు హరిశ్చంద్ర, రమేశ్‌గౌడ్, నర్సోజి, లింగప్ప, బాలరాజ్, లక్ష్మీకాంత్‌రెడ్డి, జహంగీర్, మహేశ్, సులోచన, రాజేశ్వరి, నాగేంద్రమ్మ, ప్రదీప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

శంకుస్థాపనలు.. ప్రారంభోత్సవాలు

- పేట పర్యటనలో సీఎం రేవంత్‌రెడ్డి
- హాజరైన మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు

అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి, చిత్రంలో మంత్రులు పొంగులేటి, సీతక్క, జూపల్లి, ఎమ్మెల్యేలు పర్ణికారెడ్డి, శ్రీహరి

నారాయణపేట, ఫిబ్రవరి 21 : నారాయణపేట జిల్లాలో పలు అభివృద్ధి పనులకు శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ముందుగా సింగారం చౌరస్తాలో రూ.1.23 కోట్లతో చేపట్టిన మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించే పెట్రోల్ బంకును సీఎం ప్రారంభించారు. అనంతరం అప్పంపల్లి వద్ద రూ.5 లక్షల ఇందిరమ్మ ఇంటికి ముగ్గు వేసి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. మెడికల్ కళాశాలకు చేరుకొని పోలీసుల గౌరవ వందనం స్వీకరించి రూ.130 కోట్లతో నిర్మించనున్న ప్రభుత్వ వైద్య కళాశాల, హాస్టల్ భవనానికి శంకుస్థాపన చేశారు. రూ.200 కోట్లతో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ నిర్మాణానికి, రూ.26 కోట్లతో నిర్మించనున్న నర్సింగ్ కలశాలకు, రూ.40 కోట్లతో చేపట్టబోయే 100 పడకల యూనిట్‌కు శంకు స్థాపన చేశారు. అదే విధంగా రూ.56 కోట్లతో నిర్మించిన మెడికల్ కళాశాల మొదటి సంవత్సరం అకాడమిక్ బ్లాకులను, రూ.5.58 కోట్లతో నిర్మించిన ధన్వాడ, నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్ శిలాఫలకాలను ప్రారంభించారు. రూ.295 కోట్లతో నిర్మించనున్న తుంకి మెట్ల -నారాయణపేట రోడ్, కోటకొండ, రోడ్ అభివృద్ధి పనులకు, అదే విధంగా అప్పక్‌పల్లి, గుండుమాల్ రోడ్, మద్దూరు, లింగాల్‌చేడ్ రోడ్డులో హై లెవల్ బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన, రూ.193 కోట్లతో గుల్బర్గా-కొడంగల్, రావులపల్లి, మద్దూరు, కోస్గి, దౌల్తాబాద్ రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, రూ.12.70 కోట్లతో నియోజకవర్గంలో చేపట్టనున్న సీఆర్ఆర్ రోడ్లకు శంకుస్థాపన చేశారు. రూ.7 కోట్లతో మరికల్‌లో నిర్మించిన మండల పరిషత్ కార్యాలయ ప్రారంభోత్సవ శిలాఫలకాన్ని ప్రారంభించారు. అలాగే మెడికల్ విద్యార్థులతో మాట్లాడుతూ విద్య అందరి వద్దకు చేరినప్పుడే రాణించగలరని అన్నారు. మిగితా వృత్తులకన్నా వైద్య వృత్తి గొప్పదన్నారు. నారాయణపేటలో ఉన్న జిల్లా దవాఖానను మెడికల్ కళాశాలకు తరలిస్తామని తెలిపారు. జిల్లా అభివృద్ధి కోసం ఒక జిల్లా వాసిగా శక్తి వంచన లేకుండా పనిచేస్తానన్నారు. నూతన జిల్లా దవాఖానకు దివంగత చిట్టెం నర్సిరెడ్డి పేరును ఖరారు చేసేందుకు చర్యలు తీసుకోవాలని చీఫ్ సెక్రటరీ, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రికి సూచించారు. అక్కడి నుంచి మెడికల్ కళాశాల సమీపంలో నిర్వహించిన బహిరంగ సభకు హాజరయ్యారు. ఆయన వెంట ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు దామోదర రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క, జూపల్లి కృష్ణారావు, చీఫ్ సెక్రటరీ శాంతికుమారి, డీజీపీ ఉపేందర్, ఎంపీ డీకే.అరుణ, నారాయణపేట, మక్తల్, షాద్‌నగర్, పరిగి, జడ్చర్ల, అచ్చంపేట ఎమ్మెల్యేలు పర్ణికారెడ్డి, వాకిటి శ్రీహరి, వీర్లపల్లి శంకర్, రామ్మోహన్‌రెడ్డి, అనిరుధ్‌రెడ్డి, వంశీకృష్ణతోపాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సీఎం ప్రసంగిస్తుంటే.. బయటకెళ్లిన జనం

నారాయణపేట టౌన్/ నారాయణపేట రూరల్ : నారాయణపేటలో శుక్రవారం జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రసంగిస్తున్న సమయంలోనే జనం పెద్ద ఎత్తున బయటకు వెళ్లిపోయారు. పేట డిపోలో ఉన్న బస్సులతోపాటు ఇతర డిపో బస్సులను సైతం సభకు జనాలను తరలించేందుకు ఏర్పాటు చేయగా.. వివిధ గ్రామాలకు వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వెళ్లేందుకు బస్సులు లేక బస్టాండ్ బోసిపోగా.. ప్రయాణికులు కిక్కిరిసిపోయారు. తాజా మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ గందె అనసూయ చంద్రకాంత్ కారును ఆపేసి, అనుమతి లేదని పోలీసులు అడ్డుకున్నారు. లేదు జాబితాలో తన పేరు ఉందని చెప్పినా, తమ జాబితాలో లేదని చెప్పడంతో అర్ధగంట పాటు అక్కడే వేచి ఉన్నది. దీంతో చేసేది ఏమీ లేక అక్కడి నుంచి వెనుతిరిగి వెళ్లింది. ఎలక్ట్రానిక్ మీడియా, ప్రింట్ మీడియా విలేకరులు వేదికపై కూర్చున్నారని, తమ లైవ్ టెలికాస్ట్‌కు ఆటంకం కలుగుతుందని, అక్కడి నుంచి లేచి వెళ్లాలనే విషయంపై కొంత సేపు మీడియా విలేరుల మధ్య వాగ్వాదం చేసుకున్నది. పోలీసులు జోక్యం చేసుకొని పరిస్థితిని చక్కదిద్దారు.

నిరసన వ్యక్తం చేస్తున్న బ్యాంకు ఉద్యోగులు

బ్యాంక్ ఉద్యోగుల నిరసన

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి 21: బ్యాంకులోని ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని బ్యాంకు ఉద్యోగులు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఎస్‌బీఐ ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు.ఈ మేరకు.. వారు మాట్లాడుతూ ఐదు రోజుల పని విధానాన్ని అమలు చేయాలని కోరారు. ప్లకార్డులు పట్టుకొని సమస్యలను పరిష్కరించాలని ఆవేదన వ్యక్తం చేశారు. నిరసనలో బ్యాంక్ ఉద్యోగుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఇసుక టిప్పర్ పట్టివేత

నవాబ్‌పేట, ఫిబ్రవరి 21: మండలంలోని లింగంపల్లి శివారులో గురువారం అర్ధరాత్రి ఇసుక టిప్పర్‌ను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై విక్రమ్ తెలిపారు. జడ్చర్ల మండలంలోని అంబటాపూర్‌కు చెందిన రాజు ఇసుక టిప్పర్‌లో ఉదండాపూర్ రిజర్వాయర్ నుంచి అక్రమంగా ఫిల్టర్ ఇసుక తరలిస్తుండగా.. వలపన్ని పట్టుకొని టిప్పర్ యజమానిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.

డాక్యుమెంట్ పోయినది

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియ జేయునది ఏమనగా, శ్రీమతి మనల్ రఫత్ భర్త మహమ్మద్ జమీర్ అలీ తండ్రి శ్రీ మహమ్మద్ ముజాహిద్ అలీ ఇం.టి.నం. 14-5-121/ c/5, జి.కె రెడ్డి కాలనీ, మహబూబ్ నగర్ జిల్లా గారి యొక్క మహబూబ్‌నగర్ పట్టణ పరిధిలో గల ప్లాటు అనగా భూమి సర్వే నెంబర్ 94 లో ప్లాటు నెంబర్ 3లో నిల్మించుకున్న గృహము ఇంటి నెంబర్: 14-5-121/c/5, గల గృహము యొక్క లింక్ డీడ్/ డాక్యుమెంట్ నెంబర్ 10583/2012 Dated 23-11-2012 గల ఒరిజినల్ లింక్ డీడ్ డాక్యుమెంటు ఎక్కడో పడి పోయినదని తెలిపినారు. కావున ఇట్టి ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ ఎవరికైన లభించినవో ఈ క్రింది అడ్రస్‌కు సంప్రదించగలరు.

MOHD.YASERULLA KHAN,
ADVOCATE, B.Sc., LLB
MAHABUBNAGAR- 509001
Cell: 9700428538, 9700962535

పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

- పాలమూరు ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి
- విద్యార్థులకు కంటెంట్ స్టడీ మెటీరియల్స్ పంపిణీ

హన్వాడ, ఫిబ్రవరి 21: పదో తరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. శుక్రవారం మండలంలోని మునిమోక్షం, గొండ్యాల, వేపూర్ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ఎమ్మెల్యే ఆత్మీయ కానుగ 2డీ, 3డీ యానిమేషన్ డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్స్‌ను పంపిణీచేశారు. ఈ సం దర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసి న సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడు తూ.. విద్యార్థులు నెలరోజుల పాటు చదువుపై ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు. ఉపాధ్యాయులు ప్రత్యేక తరగతులు ఏర్పాటు చేయాలన్నారు. మంచి ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు కృషిచేయాలన్నారు. చదువు ఉంటేనే సమాజంలో గు ర్తింపు ఉందన్నారు. లక్ష్యంతో చదువుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ నర్సింహారెడ్డి, మా ర్కెట్ కమిటీ చైర్మన్ అనితారెడ్డి, ఎంఈ వో గోపాల్‌నాయక్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మహేందర్, తాసీల్దార్ కిష్ట్యానాయక్, ఎంపీడీవో యశోదరమ్మ, నాయకులు వనమీత, సుధాకర్‌రెడ్డి, బొట్టు శ్రీను, వెంకటయ్య పాల్గొన్నారు.

అరేబియన్ రెస్టారెంట్‌లో అగ్ని ప్రమాదం

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 21: జిల్లా కేంద్రంలోని అరేబియన్ రెస్టారెంట్‌లో సాయంత్రం సమయంలో షార్ట్‌సర్క్యూట్‌తో మంటలు చెలరేగి దగ్ధమైన ఘటన చోటుచేసుకుంది. రెస్టారెంట్‌లో ఉన్న కస్టమర్లు, సిబ్బంది మంటల్లో చిక్కుకున్నారు. వివరాలిలా.. శ్రీనివాసకాలనీలోని అరేబియన్ రెస్టారెంట్‌లో ఆకస్మాత్తుగా షార్ట్‌షర్క్యూట్ కావడంతో ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. వెంటనే అగ్నిమాపక సిబ్బందికి ఫోన్ చేసినా యాజమాన్యం, స్థానికులు ఫైర్ ఇంజిన్ రాకపోవడంతో ప్రత్యామ్నాయంగా సిబ్బంది మంటల్లో చిక్కడంతో ఐదుగురిని వెనుక నుంచి తాడువేసి వారి ప్రాణాలను సురక్షితంగా కాపాడారు. మంటలు ఎగిసిపడిపోవడంతో బయభ్రాంతులకు గురై ఐదుగురు మంటల్లో ఇరుక్కుని ప్రమాదానికి గురయ్యారని తెలిపారు. అయితే సీఎం రేవంత్ పర్యటన సమావేశానికి మహబూబ్‌నగర్ ఫైర్ ఇంజిన్ నారాయణపేటకు వెళ్లడంతో గంటన్నరపాటు ఆలస్యమైంది. ఫైర్ ఇంజిన్ వచ్చేసరికి రెస్టారెంట్‌లో ఉన్న విలువైన ఫర్నీచర్ పూర్తిగా కాలిపోయింది. ఈ క్రమంలో మక్తల్, జడ్చర్ల నుంచి వచ్చినా ఫైర్ ఇంజిన్‌లు మంటలను సిబ్బంది పూర్తిగా ఆర్పేశారు. ఈ అగ్నిప్రమాదంలో రూ.10లక్షల ఆస్తి నష్టం జరిగినట్లు బాధితులు తెలిపారు.

మంటల్లో చిక్కుకున్న హోటల్ సిబ్బందిని కాపాడిన స్థానికులు, అగ్నిమాపక సిబ్బంది

కోటకొండను మండలం చేయాలని సీఎం రేవంత్‌కు వినతి

నారాయణపేటరూరల్, ఫిబ్రవరి 21: మండలంలోని కోటకొండను మండల కేంద్రంగా ప్రకటించాలని కోరుతూ.. శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డికి పాలమూరు ఎంపీ డీకే అరుణ వినతి పత్రం అందజేశారు. ఇటీవల మండల ఏర్పాటుకు ఉద్యమం ప్రారంభించగా 15 రోజులలో మండల ప్రకటన చేయిస్తానని మాజీ డీసీసీ అధ్యక్షుడు శివకుమార్‌రెడ్డి హామీ ఇచ్చినప్పటికీ ఇటు ఎమ్మెల్యే గాని, శివకుమార్‌రెడ్డి గాని సమావేశంలో ప్రస్తావించక పోవడంతో మండల ఏర్పాటు ప్రకటన ఆశ గల్లంతైందని ఆయా గ్రామాల ప్రజలు చర్చించుకొన్నారు. ఇక గ్రామ ప్రజలు కలిసికట్టుగా ఉద్యమం చేస్తేనే మండలం ఏర్పాటయ్యే అవకాశం ఉందని, ఇక ఉద్యమబాట పట్టి మండలం సాధించుకోవాలని ప్రజలు చర్చించుకొన్నారు.

కారు ప్రమాదంలో బాలుడు మృతి

ఊట్కూర్, ఫిబ్రవరి 21: కారు ప్రమాదంలో బాలుడు మృతిచెందిన ఘటన మండలంలో చోటు చేసుకున్నది. స్థానికుల కథనం మేరకు.. గ్రామానికి చెందిన కల్వాల్ ఖయ్యూం కుటుంబంతో కలిసి గురువారం కర్ణాటకలోని గుల్బర్గాకు కా రులో వెళ్లాడు. శుక్రవారం స్వగ్రామానికి తిరుగు ప్రయాణం కాగా.. కర్ణాటకలోని సేడం వద్ద కారుకు గుర్రాలు అడ్డు రావడంతో సడెన్ బ్రేక్ వేశాడు. దీంతో డ్రైవర్ పక్క సీటులో కూ ర్చున్న కుమారుడు అబ్దుల్ హాది (7) ప్రమాదవశాత్తు కారు డ్యాష్ బోర్డుకు తలబలంగా కొట్టుకున్నాడు. వెంటనే సమీపంలో ఉన్న దవాఖానకు వెళ్లగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రు వీకరించారు. బాలుడు స్థానిక రిషి పాఠశాలలో 2వ తరగతి చదువుతున్నాడు. బాలుడి మృతితో పాఠశాలకు సెలవు ప్రకటించారు. బాధితకుటుంబాన్ని పలువురు ప్రజాప్రతినిధులు, ముస్లిం మతపెద్దలు పరామర్శించారు.

విద్యుదాఘాతంతో గేదె..

మహ్మదాబాద్, ఫిబ్రవరి 21: మేత మేయడానికి వెళ్లి ఓ పాడిగేదె ప్రమాదశా త్తు విద్యుత్ తీగలకు చుట్టుకొని మృతిచెందిన ఘటన మండలంలోని గాధిర్యాల్‌లో చోటుచేసుకున్నది. గ్రామస్తుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన ఎర్ర రాములు పొలం వద్ద గేదెలను కట్టేసి ఇంటికి వెళ్లాడు. రాత్రి వేళలో తాడు తెంపుకొని పక్కనే ఉన్న మేతమేయాడానికి వెళ్లి ప్రమాదశాత్తు విద్యుత్ వైర్లకు తాకడంతో అక్కడికక్కడే మృతిచెందింది. రూ.80వేల నష్టం వాటిల్లినట్లు బాధితుడు పేర్కొన్నాడు. ప్రభుత్వం తరపున కు టుంబా న్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

చిరుత దాడిలో లేగదూడ..

నవాబ్‌పేట, ఫిబ్రవరి 21: మండలంలోని యన్మన్‌గండ్లకు చెందిన రైతు కోస్గి శ్రీనివాస్ లేగదూడపై గురువారం అర్ధరాత్రి చిరుతదాడి చేసి హతమార్చింది. రైతు శ్రీనివాస్ కథనం మేరకు.. రైతు శ్రీనివాస్ రోజూ మాదిరిగానే గురువారం సాయంత్రం తన పశువులను వ్యవసాయ పొలంలో ఉన్న కొట్టంలో కట్టేసి ఇంటికి వచ్చాడు. అర్ధరాత్రి చిరుత పశువుల కొట్టంపై పడి లేగదూడపై దాడి చేసి కొద్ది దూరం లాక్కెళ్లింది. అనంతరం లేగదూడను హతం చేసి.. పారిపోయింది. గతంలో కూడా యన్మన్‌గండ్ల శివారులో చిరుత ఆనవాళ్లు లభించినట్లు పలువురు గ్రామస్తులు తెలిపారు. లేగదూడ విలువ రూ.40 ఉంటుందని, ప్రభుత్వం ఆదుకోవాలని రైతు శ్రీనివాస్ కోరారు.

పాఠశాలకు సిలిండర్ వితరణ

మక్తల్, ఫిబ్రవరి 21: మండలంలోని రుద్రసముద్రం ప్రాథమికోన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న హెచ్ ఎం హేమలత పాఠశాలకు సిలిండర్ వితరణ చేసినట్లు శుక్రవారం పేర్కొన్నారు. పాఠశాలలోని విద్యార్థులకు మధ్యాహ్న భోజనం చేసేందుకు వంట నిర్వాహకు లు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని దృష్టిలో ఉంచుకున్న హెచ్ఎం తన సొంత నిధులతో పాఠశాలకు సిలిండర్‌ను అందించినట్లు తెలిపారు. పాఠశాలకు సిలిండర్ అందించిన హెచ్ఎం హేమలతను గ్రామస్తులతోపాటు ఉపాధ్యాయ బృందం అభినందించారు.

ఉమ్మడి జిల్లా కబడ్డీ విజేత మరికల్

విజేతగా నిలిచిన మరికల్ కబడ్డీ జట్టు

మరికల్, ఫిబ్రవరి 21: షాద్‌నగర్ నియోజకవర్గంలోని కొందుర్గు మండల కేంద్రంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా కబడ్డీ పోటీల్లో మరికల్ జట్టు విజేతగా నిలిచినట్లు క్రీడాకారులు తెలిపారు. విజేతకు రూ.50వేల నగదుతోపాటు ట్రోఫీని అందజేశారు. అలాగే కొందుర్గు రూరల్ పరిధిలో నిర్వహించిన కబడ్డీ పోటీలో మరికల్‌కు చెందిన పండుగ సాయన్న జట్టు రన్నర్‌గా నిలిచింది. విజేతకు రూ.25 వేల నగదుతోపాటు ట్రోఫీని అందజేశారు. మరికల్ జట్టు విజయంపై హర్షం వ్యక్తం చేశారు.

నాణ్యమైన భోజనం అందించాలి

మహమ్మదాబాద్, ఫిబ్రవరి 21: విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని జెడ్పీ డి ప్యూటీ సీఈవో ముసాహిదాబేగం పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని ఆశ్రమ పాఠశాల, కేజీబీవీ, ఎస్టీ బాలుర హాస్టల్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరిసరాలు, మధ్యాహ్న భోజనం, పరిశుభ్రతను పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం ఏర్పాటు చేయకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇన్‌చార్జీ ఎంపీడీవో నరేందర్‌రెడ్డి, ఎంఈవో రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్నల్ పరీక్షలతో మేధాశక్తి

నవాబ్‌పేట, ఫిబ్రవరి 21: పదో తరగతి విద్యార్థులకు తరగతి గదిలో నిర్వహించే ఇంటర్నల్ పరీక్షలతో వారి మేధాశక్తి పెరగడమే కాకుండా.. వారికి పబ్లిక్ పరీక్షల్లో 20 మార్కులు కలపడం జరుగుతుందని ఇంటర్నల్ మార్కుల పరిశీలన మండల అధికారి, కారుకొండ ఉన్నత పాఠశాల జీహెచ్ఎం దశరథ్‌నాయక్ పేర్కొన్నారు. మండలంలోని కూచూర్, కారుకొండ పాఠశాలల్లో ఉపాధ్యాయులు చేపడుతున్న పదో తరగతి విద్యార్థుల ఇంటర్నల్ పరీక్షల పత్రాల మూల్యాంకనాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగానే ఉపాధ్యాయులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. మూల్యాంకనం పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో మూల్యాంకన ఉపాధ్యాయులు రవిశంకర్, రాజశేఖర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఐబీవో పరీక్షలో జిల్లా టాపర్స్‌గా..

జడ్చర్లటౌన్, ఫిబ్రవరి 21: ఇండియన్ బ్రిలియంట్ ఒలింపియాడ్ పరీక్షలో జడ్చర్లలోని వివేకానంద హైస్కూ ల్ విద్యార్థులు జిల్లా టాపర్లుగా నిలిచారు. ఇటీవల ఖమ్మంలో నిర్వహించిన ఐబీవో పరీక్షలో అన్ని జిల్లాల నుంచి దాదాపు 20వేల మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యా రు. ఇందులో వివేకానంద హైస్కూల్‌లో పదోతరగతి చదువుతున్న విద్యార్థి విజయనర్సింహా, ఐదోతరగతి విద్యార్థిని కృతిక ప్రతిభ కనబరిచి జిల్లా టాపర్స్‌గా నిలిచారని ప్రిన్సిపాల్ నరేశ్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో శుక్రవారం ప్రతిభ కనబరిచిన విద్యార్థులను శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ వాసుదేవోజు, డైరెక్టర్లు చెన్నప్ప, తిరుపతిరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

మక్తల్ విద్యార్థికి డాక్టరేట్

మక్తల్, ఫిబ్రవరి 21: ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీలో ప్లాంట్ పాథాలజీ లో పీహెచ్‌డీ పూర్తి చేసిన మక్తల్‌కు చెందిన అరవింద్‌కుమార్ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ అందుకున్నట్లు తండ్రి కర్నెస్వామి శుక్రవారం తెలిపారు. డాక్టరేట్ పొందడంపై గ్రామస్తులు, రాజకీయ నాయకులు అభినందించారు.

ప్రపంచం చూపు సోషలిజం వైపు

మహబూబ్‌నగర్ అర్బన్, ఫిబ్రవరి 21: ప్రపంచం నేడు సోషలిజం వైపు చూ స్తుందని సీపీఎం జిల్లా ప్రధాన కార్యదర్శి రాములు అన్నారు. జిల్లా కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో శుక్రవారం రెడ్ బుక్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ.. 1848 ఫిబ్రవరి 21న మొదటిసా రి ప్రపంచవ్యాప్తంగా రెడ్‌బుక్ డేను పురస్కరించుకొని కమ్యూనిస్టులు ప్రణాళిక ను విడుదల చేశారని పేర్కొన్నారు. అనంతరం సీపీఎం నాయకులు మాట్లాడుతూ.. నేటి యువత, మేధావులు రెడ్‌బుక్ పుస్తకాన్ని అధ్యయనం చేయాలని కోరారు. కార్యక్రమంలో గోపాల్, కురుమూర్తి, రాంరెడ్డి, మోహన్, చంద్రకాంత్, పద్మారాజ్, వేణుగోపాల్, విష్ణు, సురేశ్ తది తరులు పాల్గొన్నారు.

కోళ్లకు రోగాలొస్తే సమాచారమివ్వాలి

జడ్చర్ల, ఫిబ్రవరి 21: కోళ్లఫారంలో పెంచుతున్న కోళ్లకు రోగాలు వస్తే వెంటనే పశువైద్యాధికారులకు తెలుపాలని మండల పశువైద్యాధికారిణి డాక్టర్ ఆశారాణి యజమానులకు సూచించారు. శుక్రవారం మండలంలోని గంగాపూర్‌లో రైతు శేఖర్‌కు చెందిన కోళ్లఫారాన్ని ఆమె పరిశీలించి మాట్లాడారు.. కోళ్లకు ఎలాంటి రోగాలు వచ్చిన వెంటనే సమాచారమివ్వాలని సూచించారు. జడ్చర్ల మండలంలో కోళ్లకు ఇప్పటి వరకు ఎలాంటి రోగాలు లేవని తెలిపారు. కోళ్లఫారాల రైతులు కోళ్లకు రోగాలు రాకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. సిబ్బంది రమేశ్, సత్యనారాయణ ఉన్నారు.

మెరుగైన విద్యను బోధించాలి

భూత్పూర్, ఫిబ్రవరి 21: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యను బోధించాలని ఎంఈవో ఉషారాణి అన్నారు. శుక్రవారం ఎమ్మార్వీలో హెచ్ఎంల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ.. ప్రభు త్వ పాఠశాలలకు నిరుపేద విద్యార్థులు వస్తుంటారని.. వారికి మెరుగైన విద్యను బోధించడం మన మొదటి కర్తవ్యంగా భావించాలని సూచించారు. అదేవిధంగా మధ్యాహ్న భోజనం విషయంలో కూడా హెచ్ఎంలు ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో జీహెచ్ఎంలు ఆనందమ్మ, లావణ్య, రాణిమాలినిదేవి, లక్ష్మణ్‌గౌడ్, సీఆర్పీలు ఇక్రాం, ఠాగూర్, నాగేందర్, హెచ్ఎంలు పాల్గొన్నారు.

సమయపాలన పాటించాలి

దేవరకద్ర, ఫిబ్రవరి 21: ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు సమయాపాలన పాటించాలని ఎంపీడీవో శ్రీనివాసులు, ఎంఈవో బలరాం సూచించారు. శుక్రవారం మండల కేం ద్రంలోని బాలిక ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సం దర్భంగా మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం వడ్డించాలని సూచించారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- పేట ఎమ్మెల్యే పర్ణికారెడ్డి

నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 21: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తామని ఎమ్మెల్యే పర్ణికారెడ్డి అన్నారు. శుక్రవారం అప్పక్‌పల్లి వద్ద పలు అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో ఎమ్మెల్యే పర్ణికారెడ్డి మాట్లాడుతూ... రూ. వెయ్యికోట్లతో ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసుకోవడం పేట ప్రజల తరపున సీఎం రేవంత్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని చెప్పారు. పేట నియోజకవర్గంలో సంక్షేమ పథకాలు అమలు కావడం లేదని చెబుతున్నారని, నియోజకవర్గంలో గృహజ్యోతి పథకం ద్వారా 40వేల గృహాలకు 200యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని తెలిపారు. రైతులకు రూ.200 కోట్ల రుణమాఫీ చేశామని, ఇంకా రూ.50కోట్ల వరకు రుణమాఫీ చేయాల్సి ఉందన్నారు. జిల్లా కేంద్రంలో పీహెచ్ఈఎస్ స్కూల్